ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 28 మే, 2026 | పేజీలు :06


## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం




## పిపిసి సెంటర్లను సందర్శించిన కలెక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం / నర్సంపేట :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం నర్సంపేట మండలంలోని మగ్దుంపురం, పాత మగ్దుంపురం, జోజిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పిపిసి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, తూకం, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. ఈ జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీసీఓ నీరజ, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు సెంటర్ ఇంచార్జులు ఉన్నారు.

## మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం పరిశీలించిన కలెక్టర్

### అధైర్యపడొద్దు ...తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
### రైతులు అధికారులకు సహకరించాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని..రైతులు సంయమనం పాటించి అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటిలో ధాన్యం కొనుగోలు,దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లాలో 2024–25 రబీ సీజన్‌లో 3లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని. ఈ సీజన్‌లో సైతం అంతే ధాన్యం కొనుగోలు అంచనా వేసి జిల్లాలో 427 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని సెంటర్లలో కొనుగోళ్లు సజావుగా జరుగుతుందన్నారు. ఇప్పటికవరకు జిల్లాలో 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సిన ధాన్యం ఉందన్నారు. రాత్రికురసిన అకాల వర్షంతో ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించినట్లు తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రా ల్లో తడిసిన ధాన్యం వివరాలను పూర్తిగా సేకరించి ఆధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. కలెక్టర వెంట డిఎం మార్కెటింగ్ నాగరాజు. తహశీల్దార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం,
కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**ప్రజాపక్షం/జనగామ:**మహిళల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. జనగామ నియోజకవర్గం రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సౌర విద్యుత్ ప్లాంట్ల శిలాఫలకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద నవ భారతి మండల మహిళా సమాఖ్యలకు కేటాయించిన మెగా వాటర్ సౌర విద్యుత్ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మహిళా సమాఖ్యకు ప్రభుత్వ సహకారంతో ఒక బస్సు కొనుగోలు చేసి ఆర్‌టిసికి అప్పగించగా ప్రతి నెలా 69వేల ఆదాయం పొందుతున్నారన్నారు. ఇప్పుడు ఏర్పా టు చేస్తున్న మెగా వాటర్ సౌర విద్యుత్ ప్లాంట్లు ద్వారా నె లకు లక్ష రూపాయల వరకు ఆదాయం సమకూరే అవకా శం ఉందన్నారు. సుమారు 3 కోట్ల వ్యయంతో నిర్మాణం కానున్న ఈ సోలార్ ప్లాంట్ల ద్వారా నాలుగు వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వా రా ఖర్చులు మినహాయించి మహిళా సమాఖ్యకు గరిష్టంగా ఆర్థిక ఆదాయం రానుందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా వ్యాపారవే త్తలు, పారిశ్రామిక వెత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ము ందుకు సాగుతోందన్నారు. మహిళా సమాఖ్యలకు ఎరువు లు దుఖాణాలు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యో తి, ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఆసరా పెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకా లు అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ సౌర విద్యుత్ ప్లాంటు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూ చించారు. కనీసం పది మందికి పైగా ఉపాధి పొందే అవకా శం ఉంటుందనానరు. జిల్లాలో మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఎరువుల, విత్తనాల దుఖానాలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుండాలనానరు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ భాస్కర్, ఎపిడి నూరోద్దిన్, రెడ్కో౦ వరంగల్ జజిల్లా మేనేజర్ మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చైతన్యతో పాటు ఇతర అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు హాజరయ్యారు.

# రైతులకు బిజెపి భరోసా

## వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు

**ప్రజాపక్షం/కాటారం;**తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్నధాన్యం కొనుగోలు సమస్యలపై బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా బిజెపి ముఖ్య నేతలు బుధవారం కాటారం మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా బిజెపి ఎంపిలు ఈటెల రాజెందర్,రఘునందన్ రావు, బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి,తో పాటు కాటిపల్లి వెంకటరమణా రెడ్డి,పైడి రాజేష్ రెడ్డి,పవర్ రామారావు పటేల్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి,రాష్ట ఉపాధ్యక్షురాలు జయశ్రీ,రాష్ట్ర కార్యదర్శి బద్ద మహిపాల్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి,చల్ల నారాయణరెడ్డి,కీర్తి రెడ్డి తదితరులు కొత్తపల్లి గ్రామంలోని ఐకేపి ధాన్యం కొనుగోల కేంద్రాన్ని సందర్శించారు.నిల్వ ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.రైతులకు బిజెపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో పాల్గొని కేసు ఎదుర్కొంటున్న కాటారం మండల కేంద్రానికి చెందిన తిరుపతిని పరామర్శించారు.అనంతరం కాటారం మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుని కేసులు ఎదుర్కొంటున్న బాదితులను ఓదార్చారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వారం రోజుల్లోగా వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని లేని పక్షంలో మళ్లీ రైతులతో కలిసి ఉద్యమం చేపట్టి రణభేరి మోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి,భూపలాపల్లి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,మేడిపల్లి పూర్ణచందర్,మనోజ్,శ్రీకాంత్ తో పాటు రాష్ట్ర,జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పూర్తి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జూన్ 2న నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిని పూర్తి చేయాలని ఏరియా ఎస్ఒటూ జియం కవీంద్ర తెలిపారు. జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2న నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని వారు తెలిపారు. అలాగే తెలంగాణ అంబేద్కర్ చౌరస్తా నుండి జయశంకర్ విగ్రహం మీదుగా తెలంగాణ రన్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే జిఎం ఆఫీస్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకి, అలాగే సాయంత్రం 6 గంటల నుండి అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో సాంసృతిక కార్యక్రమాలు అలాగే ఫుడ్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఐఇడి జ్యోతి, ఏజియం సివిల్ రవికుమార్, ఓసి 2 ప్రాజెక్టు అధికారి శ్యాంసుందర్, డిజిఎం వర్క్ షాప్ రాజారావు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, జిఎం ఆఫీస్ కార్యాలయ అధికారులు, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:**ఫర్టిలైజర్ డీలర్లు వ్యవసాయ శాఖకు సంబంధించిన నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలని కమలాపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు సూచించారు. కమలాపూర్ మండల వ్యవసాయ కార్యాలయంలో డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వేణు మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో ప్రతి ఒక్క డీలర్ రిజిస్టర్ లో విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. విత్తనాలు, మందులు కొనుగోలు చేసినా ప్రతీ రైతుకు ఒరిజినల్ బిల్లును తప్పనిసరిగా ఇవ్వాలని, స్టాక్ బోర్డ్ ప్రదర్శించాలని వివరించారు. విత్తన చట్టం నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆలయ ప్రతిష్ఠ దెబ్బతీయొద్దు..

## ఆలయ చైర్మన్ మోహన్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం చైర్మన్ మోహన్ శర్మ తనపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు టిఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మహిళలను అవమానించే సంస్కారం తమకు లేదని,తన ఇంట్లో కూడా బిడ్డలు, చెల్లెళ్లు,అక్కలు,తోబుట్టువులు ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహిళలను గౌరవించే తత్వం గల వాడినని స్పష్టం చేశారు. తనపై ఆరోపణలు చేస్తున్న నాయకులు ఫిర్యాదు చేసిన మహిళలు ఎవరో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఆ మహిళలకు ఆలయం నుంచి ఐడి కార్డులు ఇచ్చామా, లేదా వారు సేవలకు వస్తామని ముందుగా దేవాలయానికి సమాచారం ఇచ్చారా, దేవస్థానం కార్యాలయంలో అప్లికేషన్ పెట్టారా.. అనే విషయాలు కూడా పరిశీలించాలని అన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఒకే సారి పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకోవడంతో భక్తుల దర్శనాలకు అంతరాయం కలిగిందన్నారు. రూ.300 స్పర్శ దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. ఆలయానికి సంబంధించిన డ్రెస్ కోడ్‌లోనే వచ్చిన మహిళలు ఫుల్ లైన్లో నిలబడినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పోలీస్ శాఖ సిబ్బంది, ట్రస్ట్ బోర్డు సభ్యులు, డైరెక్టర్ మనోహర్ సమక్షంలో పలుమార్లు మహిళలను జరగాలని కోరినా వినలేదన్నారు. దీంతో భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ సిబ్బందితో వారిని బయటకు పంపించడం జరిగిందని వివరించారు. ఈ విషయాలను గమనించకుండా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తాను ఎవరినీ కించపరిచే విధంగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. ఆలయంపై అసత్య ప్రచారాలు చేస్తూ పిచ్చి పిచ్చిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. దేవాలయం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్తలు,ఆరోపణలు చేస్తే కఠినంగా స్పందిస్తామని చైర్మన్ మోహన్ శర్మ తెలిపారు.

# వడ దెబ్బతో కాంగ్రెస్ సీనియర్ నేత కన్నుమూత

**ప్రజాపక్షం/గూడూరు;** గూడూరు మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగూరి వెంకన్న వడదెబ్బ కారణంగా మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. మంగళవారం రాత్రి సుమారు 10 గంటలకు సమయంలో ఆయన తదిశ్వాస విడిచినట్లు కుటంబ సభ్యులు తెలిపారు.వెంకన్న మృతి వార్త తెలుసుకున్న గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాంబ అసోసియేషన్ హెల్పర్ వ్యవస్థాపకుడు కత్తి స్వామి ఆయన నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా కత్తిస్వామి మాట్లాడుతూ వెంకన్న కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేని వని పలువురు నాయకలు పేర్కొన్నారు.నాయకులు బిక్షపతి హెచ్ శివ సారయ్య శ్రీను యకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్, ఆత్మకూరు, హౌస్ బుజుర్గ్ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.గూడెప్పాడ్ గ్రామంలో వడదెబ్బతో మృతిచెందిన ఎలుకటి మొగిలి కుటుంబాన్ని, ఆత్మకూరులో వీర్ల హారిక కుటుంబాన్ని, హౌస్ బుజుర్గ్ గ్రామంలో మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల టిఆర్ఎస్ నాయకులు కొమ్ము కుమార స్వామి అనారోగ్యంతో బాధపడుతుంటే అతనినీ కలిసి భాగోగులు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రవి, ఉపసర్పంచ్ పైడి, వార్డ్ మెంబర్ పార్శ రవి, మంద రవి సుధాకర్ రెడ్డి భాష బోయిన సాగర్, ఎండి అంకుష్, పొగాకుల సంతోష్,టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట మార్పిడితోనే నేల సారం

## మండల వ్యవసాయ శాఖ అధికారి

**ప్రజాపక్షం/గూడూరు;**రైతుల పంట మార్పిడి విధానంపై ఆసక్తి చూపించి నేల ఆరోయాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ సూచించారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని రైదతులకు పంటల మార్పిడి నానో యూరియా వినియోగం వరి కొయ్యల నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా మాలిక్ మాట్లాడుతూ ఒకే భూమిలో ప్రతి సీజన్‌లో ఒకే పంటను మారస్తూ సాగు చేస్తే నేల సారవంతం పెరుగుతుందని తెలిపారు. పంట మార్పిడి వల్ల నేలలో షోషకాల సమతుల్యత కొనసాగడమే కాకుండా పేరుగులు వ్యాధుల ప్రభావం కూడా తగ్గుతుందని వివరించారు.పంట మార్పిడి వల్ల కలుపు మొక్కల నియంత్రణ సాధ్యమై నీటి వినియోగం సమర్థవంతంగా ఉంటుందని తెలిపారు. ఒక పంట నష్టపోయినా ఇతర పంటల ద్వారా రైతులకు ఆదాయం వచ్చే అవకాశంపండటంతో ఆర్థిక భద్రత కూడా అభిస్తుందని పేర్కొన్నారు.వరి తర్వాత పప్పుధాన్యాలు లేదా మొక్కజొన్న సాగు చేయడం మంచి విధానమని సూచించారు.వరి కొయ్యల కాల్చడం వల్ల గాలి కాలుష్యం తీవ్రంగా పెరిగి ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు అలర్జీలు అధికమయ్యే ప్రమాదం ఉందని cబచ్చరించారు.అలాగే నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మి జీవులు నాశనం కావడంతో నేల నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు.అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశమూ ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులు వరి కోయ్యలను కాల్చకుండా వాటిని నేలలో కలపడం పశువులకు ఆహారంగా వినియోగించడం లేదా బయోగ్యాస్ తయారీలో ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయ పద్దలతులను అవలంబించాలని సూచించారు. రైతులు సాధారణ యూరియా వినియోగాన్ని తగ్గించి సాధారణ యూరియా వాడకాన్ని పెంచాలన ఆయన కోరారు. నానో యూరియా వినియోగంతో తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో పోనుగోడు సర్పంచ్ బానోత్ మమత ఉపసర్పంచ్ బొల్లికోండ సరిత పడమటి తండా సర్పంచ్ భాస్కర్ ఉపసర్పంచ్ అంజలి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాడ్మింటన్‌లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలి

## బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జితేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ జిల్లా క్రీడాకారులు బాడ్మింటన్‌లో జాతీయ,అంతర్జాతీయస్థాయిలో రాణించాలని, మహబూబాబాద్ జిల్లాకు మరోసారి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా క్రీడాకారులు తర్ఫీదు పొందాలని బాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జితేందర్‌రెడ్డి అన్నారు.గత రెండు రోజులుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవనం ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న మహబూబాద్ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ క్రీడల ముగింపు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మూల జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాడ్మింటన్ ఆడటం వల్ల శరీరానికి ఎంతో వ్యాయామం జరుగుతుందని, అలాగే జాతీయ అంతర్జాతీయ స్తాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి మంచి గుర్తింపు లభిస్తుందని, క్రీడాకారులను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ కొమ్ము రాజేందర్ తన నివేదిక చదువుతూ ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి దాదాపు 9 విభాగాలలో 60 జట్లు పాల్గొన్నాయని, క్రీడాకారులు తమ అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి క్రీడలకు అర్హత సాధించడం జరిగింది అని తెలిపారు. రెఫరీ ఆర్ శ్యాం కుమార్, మ్యాచ్ కంట్రోల్ మట్టపల్లి భాస్కర్, అంపైర్లు ఆనంద్, , రమేష్ చారి, ఇసిమెంబర్ కుంజ సతీష్, సీనియర్ క్రీడాకారులు కృష్ణ, కోటిరెడ్డి, రవి వర్మ సమీర్ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఐకెపి కేంద్రాల నిర్వాహకులు ధాన్యం బస్తాల లోడింగ్‌ను యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మండలంలోని వెల్ది, జాఫర్‌గూడెం గ్రామాల పరిధిలో ఏర్పాటుచేసిన ఐకొపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపధికన కొనుగోలు, రవాణా, చెల్లింపుల ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, రైతుల వద్ద నుండి ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం..

ప్రజాపక్షం/బెజ్జంకి: ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ అనారు.ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని బుధవారం మార్కెట్ యార్డులో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పోకాల మహిపాల్ రెడ్డి,వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్...

అల్లా దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి...

వంగ రాజేశ్వర్‌రెడ్డి

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని యువ నాయకుడు వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు పండుగ శుభాకంక్షలు తెలుపుతూ, బక్రీద్ పండుగ త్యాగానికి, సహనానికి నిదర్శనమన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతోభక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యం గా, సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# జనగణనపై చైతన్య కార్యక్రమం

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : భారత జనగణన 2027లో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జనగణన అధికారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పైర సంబంధాల వాక ఆధ్వర్యంలో బుధవారం మద్దూరు ధూళిమిట్ట మండల కేంద్రాలలో అవగహన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటల ద్వారా ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ధూళిమిట్ట తహశీల్దార్ శ్యామ్, మద్దూరు జనాభా, కుటుంబ, వృత్తి, వ్యాపార వివరాలను సేకరించబడుతాయని తెలిపారు. ప్రజలు స్పష్టమైన సమాచారం అందిస్తేనే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు జనగణన కొనసాగుతుందని, ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్లు రహీం, శ్యామ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెంకటాపురం రవి, దీకొండ భాస్కర్, ముదిగొండ నర్సింలు, పుల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి..

ప్రజాపక్షం/బెజ్జంకి:మండలంలో ధాన్యం కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయని అకాల వర్షంలో రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని అధికారులు,రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడారు.ఇప్పటికైనా అధికారులు రైతుల పక్షాన లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు ,బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలు

రూ. 26 లక్షల 83 వేల విలువ చేసే విత్తనాలు సీజ్



ప్రజాపక్షం / గజ్వేల్:గజ్వేల్ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలపై బుధవారం టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగానే శ్రీ లక్ష్మీ వెంకట రమణ ట్రేడర్స్ విత్తన మరియు పురుగు మందుల షాపును తనిఖీ చేయగా, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఏడిఏ కాంపాటి మల్లయ్య, సిఐ శ్రీధర్, స్థానిక ఏడీఏ బాబు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్ లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ లైసెన్స్ కల్గిన కంపనీల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. అలాగే ధరలు, స్టాక్ బోర్డును షాపులో ఏర్పాటు చెయ్యాలని స్పష్టం చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించే సందర్భంలో రైతు సంతకంతో కూడిన బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి చట్టం వర్తింపజేసి శిక్షిస్తామని హెచ్చరించారు. కాలం చెల్లిన విత్తనాలు విక్రయించవద్దని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు రైతులకు అంటగట్ట వద్దని, వ్యాలిడిటీ లేని విత్తనాలు విక్రయిస్తే 1966 చట్టం వర్తింపజేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కాగా శ్రీలక్ష్మీ వెంకట రమణ ట్రేడర్స్ షాపులో రూ 26 లక్షల 83వేల విలువ చేసే విత్తనాలు సీజ్ చేసి విక్రయాలు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్, రిజర్వ్ ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ బాబు, హోం గార్డ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మార్కెట్ యార్డు వద్ద రైతు దీక్ష విజయవంతం

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి నేతృత్వంలో రైతు దీక్ష



ప్రజాపక్షం/గజ్వేల్:రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ బుధవారం చేపట్టిన రైతు దీక్ష విజయవంతమైంది. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ దీక్షకు నేతృత్వం వహించగా, గజ్వేల్ మార్కెట్ యార్డ్ వద్దకు వందలాది మంది రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మండల పార్టీ బాధ్యులు బెండ మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడి రైతులు పండించిన వరి ధాన్యాన్ని వారం రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని, లేని పక్షంలో రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం సరైన వసతులు కల్పించకపోవడంతో రైతులు నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కన్నీరు కారుస్తుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు ఆఫీసులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి పైరవీలు చేస్తున్నట్లు విమర్శించారు. రైతుల గోస అధికారులకు పట్టకపోవడంతో ధాన్యం కొనుగోలు అంతంత మాత్రమే ఉన్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నట్లు ఆరోపించారు. పూర్తి స్థాయిలో పంట కొనుగోలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ నేతలను గ్రామాల్లో తిరగనియ్యవద్దని సూచించారు. అయితే వర్షంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద పటిష్ఠ చర్యలు చేపట్టి గన్ని బ్యాగులు, లారీలు, హమాలీలను సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ కు కేసీఆర్ ను విమర్శించే నైతిక హక్కు లేదని, రాష్ట్రాన్ని ధాన్యాగారంగా మార్చినట్లు వివరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నేతలు అందజేశారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి



ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట మండలంలో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు బుదవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని దంతెపల్లి, పర్వతాపూర్, కాట్రియాల, కిషన్‌తాండా, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో సుమారు 3వందల ఎకరాల్లో జొన్న పంట సాగుచేశారని, ప్రస్తుతం జొన్న కోత పూర్తయి కల్లాల్లోకి చేరినప్పటికి కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రాత్రింబవళ్లు తమ పంటలను కాపాడుకునేందుకు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం అన్నారు. ఒకవైపు పెట్టుబడులు పెరిగి మరోవైపు పంటకు సరైన మద్దతు ధర కొనుగోలు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, అక్కన్నపేట సర్పంచు బిక్కయ్య గారి యాదగిరి, దంతెపల్లి సర్పంచు మస్కూరి బాల్‌రాజు, రాయిలాపూర్ ఉపసర్పంచు ప్రశాంత్, నాయకులు సిద్ధరాములు, బానుచందర్, నాగరాజు, నవాత్ రాజేంద్రప్రసాద్, వినయ్, సంతోష్, నితిన్, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగహన సదస్సు

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా మద్దుల్ వాయి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగహన సదస్సు కార్యక్రమం ఎఈఓ భార్గవ్ ఆధ్వర్యంలో కలెండర్ అవిష్కరించం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హానికరమైన కాట్రియాల, కిషన్‌తాండా, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో సుమారుపురుగుమందులు, రసాయనిక ఎరువులు వాడకుడదని, వాటి వల్ల అనారోగ్యం సామస్యలు తలెతుత్తాయి. అందువల్ల ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యాలను కావడుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పి నవనీత, సర్పంచ్ జయరాజు, ఉప సర్పంచ్ నర్సమ్మ, రైతులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం..

ప్రజాపక్షం/బెజ్జంకి: అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని మానకొండూర్ ఎంఎల్ఏ డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని అంతే కాకుండా కల్లెపల్లి గ్రామంలో ఈదురు గాలులకు ధ్వంసమైన ఇండ్ల భాధిత కుటుంబాలను, ప్రభుత్వ పాఠశాలలో,అంగన్వాడీ కేంద్రంలో జరిగిన నష్టాన్ని బుధవారం స్థానిక ఎంఎల్ఏ పార్టీ నాయకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశలల్లో, అంగన్వాడీ కేంద్రంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి సరిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.అలాగే అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.రైతులు అధైర్యపడొద్దని తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్, సర్పంచ్ బిగుళ్ళ మోహన్, మాజీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, పులి సంతోష్, రావుల నర్స య్య, జంగిలి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

ప్రజాపక్షం/కొమురవెల్లి: పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు ఏఈవో రవళి,భాస్కర్ రెడ్డి సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువు,జనుము,జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం వలన భూమి సారవంతం పెరిగి అధిక దిగుబడి వస్తుందని అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవరూ అధైర్యపడొద్దు...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: అకాల వర్షంతో ధాన్యం తడిసినదని రైతులు ఆందోళన చెందవద్దని,తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ తెలిపారు. బుధవారం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్యపడొద్దని,వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి , కలిమొద్దీన్, మహిపాల్‌రెడ్డి, వంశీ, సంతోష్, లక్ష్మి నారాయణ, అంబటి మహేష్,రాజేష్‌కన్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులకు నష్టం...



ప్రజాపక్షం/శివ్వంపేట : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులకు తీరని నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. బుధవారం శివ్వంపేట మండలం చండి, శివ్వంపేటలో తడిసిన వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండడంతో ఎక్కడి వడ్లు అక్కడే ఉన్నాయని, వర్షం వచ్చి ధాన్యమంతా తడిసి నష్టం జరుగుతుందన్నారు. కష్టకాలంలో రైతులకు అండగా ఉండాల్సిన అధికారులు రైతులను పట్టించుకోవడం లేదన్నారు. లారీలు పంపించి త్వరగా ధాన్యాన్ని తరలించాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైని బైటి ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

### డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** భారతదేశ తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి 62వ వర్ధంతి కార్యక్రమం బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలోడిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, గ్రంధాలయ చైర్మన్ గారు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాడిసిసిఅధ్యక్షులు మాట్లాడుతూ.. సున్నా నుండి మొదలైన మన దేశ ప్రస్థానాన్ని, ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఆధునిక భారత శిల్పి, నాగార్జున సాగర్ భారీ ప్రాజెక్టులు, బహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ఉక్కు కర్మాగారాలను స్థాపించింది నెహ్రూ అని గుర్తు చేశారు. నేడు భారతదేశం ఐటీ, స్పేస్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి పునాది నెహ్రూ అని, దేశంలో అత్యున్నత సంస్థలను స్థాపించి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా అని ప్రపంచ దేశాలు హేళన చేశారని,కానీ నెహ్రూ బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలకు, పార్లమెంటరీ విధానానికి పునాది వేసి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపారని, ప్రపంచ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు, ఏ అగ్రరాజ్యాల వైపు వెళ్లకుండా అలీన విధానాన్ని తీసుకొచ్చి, ప్రపంచ శాంతి కోసం ప oచశీల సూత్రాలను ప్రతిపాదించారని, భావి భారత పౌరులైన పిల్లల కోసమే ఆయన జీవితాన్ని అంకితం చే శారు. అందుకే పిల్లలంతా ఆయన్ను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలుచుకున్నారని కొనియాడారు. నెహ్రూ గారు కేవలం కాంగ్రెస్ నాయకుడు మాత్రమే కాదు, ఈ దేశ ప్రతిష్టను హిమాలయాలంత ఎత్తుకు తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి. ఆయన వేసిన పునాదుల పైనే నేడు భారతదేశం నిలబడిందని. నేడు కొందరు చరిత్రను విస్మరించి నెహ్రూ గారిపై బురదజల్లాలని చూస్తున్నారు. కానీ ఈ దేశ చరిత్రలో నుండి, ప్రజల గుండెల్లో నుండి నెహ్రూ పేరును ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఐగా ఎంపికైన సంపత్ యాదవ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలంలోని రాపెల్లి కోట గ్రామానికి చెందిన యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు,సీనియర్ పాత్రికేయుడు కాత్రేవుల లచ్చయ్య యాదవ్ అల్లుడు మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచా తాలూకా జానంపల్లి గ్రామానికి చెందిన గంద్రకోట సంపత్ ఇటీవల నిర్వహించిన ఎస్ఐ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎస్ఐగా ఎంపికయ్యారు.బుధవారం గంద్రకోట సంపత్,స్రవంతి దంపతులు తన అత్తమామ లను కలుసుకోవడానికి మండలంలోని రా పెల్లి కోట గ్రామానికి వచ్చిన సందర్భంగా రాపెల్లికోట గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో త్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంపత్ గత 14 సంవత్సరాలుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన ఎస్ఐ ఫలితాల్లో ర్యాంకు సాధించి ఎస్ఐగా ఎంపికయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పంచిక మల్లేష్ యాదవ్,మండల ఉపాధ్యక్షుడు కాటమేన రాజయ్య,గ్రామ సర్పంచ్ కల్ల గట్టయ్య,యాదవ సంఘం నాయకులు, బందుమిత్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మృతిచెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం లింగాల గ్రామంలో తిప్పారపు నాగరాజు అనే వ్యవసాయ కూలీ వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరకి వెళ్లి పని చేస్తుండగా పిడుగు పడి ప్రమాద వశాత్తు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇంటికి వెళ్లి నాగరాజు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం, నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం నుండి సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు నష్టపరిహారం అందించాలి

### కెజికెఎస్ జిల్లా అధ్యక్షుడుబుర్ర శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/కమలాపూర్:**తాటి, ఈత వనాలు దగ్ధం కావడంతో గీతా కార్మికులు జీవితకాలపు వృత్తిని కొల్పోయారని, వారికి ప్రభుత్వం తక్ష ణమే సహాయం అందించి ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గతవారం రోజులుగా కమలాపూర్ మండల కేంద్రంతో పాటు శనిగరం, గూనిపర్తి గ్రామాలలో దగ్ధమైన తాటి, ఈత వనాలను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బండి రంజీత్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ... కమలాపూర్ మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం అగ్నిప్రమాదం సంభవించి కమలాపూర్‌లో సుమారు 1000 తాటి, ఈత చెట్లు, శనిగరం గ్రామంలో సుమారు 200 ఈత, తాటి చెట్లు, గూనిపర్తి గ్రామంలో సుమారు 800 చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ క్రమంలో గీతా కార్మికులు జీవితకాలం ఉపాధిని కోల్పోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తక్ష ణ సహాయం అందించి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ గీత వృత్తి ఆధునీకరణకు ప్రభుత్వం నడుం బిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గట్టు శ్రీధర్ గౌడ్, కమలాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడుమేడిపల్లి రాంబాబు గౌడ్, కార్యవర్గ సభ్యులు కూనూరు రవి గౌడ్, జక్కు రాజు గౌడ్, పబ్బు ఓదెలు గౌడ్, పెరుమల్ల రాజు గౌడ్, జేరిపోతుల లక్ష్మి నారాయణ గౌడ్, పబ్బా కుమారస్వామి గౌడ్, మండ బిక్షపతి గౌడ్, శనిగరం గీతా కార్మికులు గట్టు శ్రీధర్ గౌడ్, దేశిని శ్రీనివాస్ గౌడ్, గాజుల రాజు గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, గూనిపర్తి సొసైటి అధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, డైరెక్టర్లు బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర సదయ్య గౌడ్ పాల్గొన్నారు.

## బక్రీద్ పండగను శాంతియుతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం /వేలేరు :** నేడు జరిగే బక్రీద్ పండుగను మండలప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని వేలేరు ఎస్ఐ ఎ సురేష్ తెలిపారు.బక్రీద్ పండుగ సంధర్భంగా వేలేరు మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతిఒక్కరూ జరుపుకోవాలని ఎస్ఐ ఎ సురేష్ ఆకాంక్షించారు.మండలంలోని ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జుపుకునేవిధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగలు ఏమతానిది అయిన సామరస్యత చాలామంచి సంబందాలను పెంపొందిస్తుందన్నారు.బక్రీద్ పండుగ సంధర్భంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతారణంలో జరిగేలా మతపెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పిఎన్ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొట్టెపాక రవి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా కొట్టేపాక రవి ఎన్నికయ్యారు. తెలంగాణ పోరాటంలో నాడు ప్రజలను చైతన్యపరిచి ప్రజా వేదికగా ప్రజలను ఒక తాటిపైకి రప్పించి చైతన్యపరిచిన ప్రజానాట్యమండలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పోరాటంలో అనేక ఉద్యమాలు, ఆటపాట, ధూంధాం నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది. నాడు వరంగల్ ఉమ్మడి నగరంలో నగర కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధించిన తర్వాత మూడుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవి పనిచేశారు. మళ్లీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాచరికపు పాలనకు వత్తాసు పలకకుండా నిరంతరం పేద ప్రజల కోసం అనేక ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ జిల్లాలోని పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న అనేక సమస్యలను పాట రూపంలో ప్రజలలో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రస్తుతం అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల పైన పెను భారమైన నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పదే పదే పెంచుతున్నప్పటికీ వాటిని గుర్తించి ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లాలో ఇచ్చిన పిలుపులో భాగంగా అనేక ఉద్యమాలు తమ ఆటపాటతో ఉద్యమంలో పాల్గొంటున్నారు. చురుకుగా ఉద్యమాలలో పాల్గొంటున్న తనను గుర్తించి తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రజానాట్యమండలికి, సిపిఐ హనుమకొండ జిల్లా సమితికి విప్లవ కళాభివందనం తెలుపుతూ రానున్న రోజులలో పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేస్తూ మళ్ళీ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని రవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పుష్పాలంకరణ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా మంగపేట మండలం పాత చీపురు దుబ్బ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కొమరం ధనలక్ష్మి వదిన పద్మ కుమార్తె ప్రజ్వల శ్రీ పుష్పలంకరణ వేడుకకు బుధవారం విచ్చేసి ఆ చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, జిల్లా సీనియర్ నాయకులు తాటికృష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాస్ మండల నాయకులు సంతోష్, రమేష్, బాడిశా నవీన్, సుధాకర్ రెడ్డి, తేజ కొమరం మాధవరావు, రాయా సాయబ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని జల్లే వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లిన గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్బంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానాకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉపసర్పంచ్ చంటి స్వామి కాంగ్రెస్ మండల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి రాసమల్ల యాకయ్య ఎండి రసూల్ వార్డు సభ్యులు చీరబోయిన కుమార్ పద్యం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుండె పరీక్షల్లో నిర్లక్ష్యం తగదు

**ప్రజాపక్షం/కమలాపూర్:**గుండె సమస్యలకు సంబంధించి వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ వైద్యులకు విజ్ఞప్తి చేశారు. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్‌సి లోని ఇసిజీ మిషన్ కు పేపర్ రోల్ లేకపోవడంతో గుండె పరీక్ష చేసుకునే రోగులకు పరీక్షలు చేయడం లేదని రోగుల ద్వారా తెలుసుకున్న సర్పంచ్ పబ్బు సతీష్ స్పందించి స్వయంగా రెండు పేపర్ రోల్స్ తెప్పించి వైద్యాధికారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇకపై చిన్న చిన్న కారణాలతో వైద్య పరీక్షలు నిలిచిపోయే పరిస్థితి రానివ్వవద్దని, ముందు జాగ్రత్త వహించి రోగులకు ప్రాణాపాయ పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ వైద్య అధికారులను కోరారు.

## అధైర్య పడొద్దు: మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం నర్సక్కపల్లి నడికూడ, చౌటుపర్తి గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బండి రాజయ్య, గడ్డం సత్తయ్య,సూరారపు ప్రవీణ్,నారగాని సుగుణ,ల్యాదేల్ల సమ్మయ్య,కుటుంబాలను మాజీఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పిచిన వారు బాధిత కుటుంబాలకు అధైర్య పడవద్దని మనోధైర్యం కల్పించారు చల్లా ధర్మారెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆర్‌డిఒ



**ప్రజాపక్షం / హనుమకొండ :** హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (ఆర్‌డిఒ)గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ములుగు ఆర్‌డిఒగా విధులు నిర్వహించి బదిలీపై హనుమకొండ ఆర్‌డిఒగా బాధ్యతలు చేపట్టారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌కు కార్యాలయ ఉద్యోగులు,అధికారులు,శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించిడమే ప్రధాన లక్ష్యం

ప్రజాపక్షం / జనగామ : మహిళలకు సురక్షితమైన వాతావరణం ఉండడమే ప్రధాన లక్ష్యమని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమ నేపథ్యంలో మహిళల భద్రత రక్షణ వారోత్సవాలలో భాగంగా బుధవారం లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 మీద కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మున్సిపల్ ఛైర్మన్ కడకంచి బాలమణి అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ ప్రారంభించారు. చట్టంలో ఉన్న ప్రతి అంశాన్ని ఇంటర్నల్ కమిటి ఆవశ్యకతను స్వయంగా కలెక్టర్ సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013 కార్యాలయాల్లో లైంగిక వైధింపుల నుంచి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టమని దీనిపైన మహిళా ఉద్యోగులు తప్పనిసరిగా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ కార్యాలయంలో స్త్రీలకు భయరహితమైన, సమానమైన గౌరవ ప్రధమైన పని వాతావరణం ఉండాలన్నారు. ఇంటర్నల్ కంప్లెంట్స్ కమిటీ ఉండాలని, లైంగిక వేదింపులు ఎదుర్కునే బాధితులు మౌనంగా ఉండకూడదనన్నారు. ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేయాల్సి వస్తే భారత ప్రభుత్వ షీ బాక్స్ పోర్టల్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేసే సదుపాయాన్న కల్పించిందన్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ప్రశాంతంగా తమ విధులు నిర్వర్తించినప్పుడే కుటుంబ బాధ్యతలతో పూర్తి స్థాయిలో నిమగ్నం అవుతారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి



బాలమణి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి మహిళల భద్రత గౌరవం, స్వేచ్ఛ చాలా కీలకమని తెలిపారు. మహిళలు భయ భ్రాంతులు లేకుండా జీవించే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కలెక్టరేట్‌లో 35 కమిటీలు ఉన్నాయని కొందరు మహిళా ఉద్యోగులు బదిలీలు అవ్వడం వల్ల అవి అప్డేట్‌గా లేవని ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆ కమిటీలను వివిధ శాఖల అధికారులు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా మండల స్థాయి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఉపాధి హామీలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలి ఉపాధి హామి పథకంలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఉపాధి హామి కూలీలు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, పెండింగ్‌లోఉన్న నిర్మాణాల చూయాత పెన్షన్లు తదితర అంశాలపై పిడి డిఆర్‌డిఏ, జిల్లా పరిషత్ సిఈఓతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్ష నిర్వయించారు. మండలాల వారిగా ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్న మండలంలో కనీసం ఐదువేల మందికి తక్కువ కాకుండా పెద్ద మండలంలో 7వేల మందికి కూలీలకు పని కల్పించాలన్నారు. అందుకు కావాల్సిన పనులకు అందుబాటులో ఉంచాలని మండలాల వారిగా అంగన్‌వాడీ, విఓ, జపి బల్డింగ్ నిర్మాణ పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జలశక్తి జన్ భగీదారి కార్యక్రమం జల్లా టార్గెట్ ఈ నెల వరకు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వస్తున్న గ్రీవెన్స్ ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన నివేధిక అందించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ, డిఈ, ఏఈలు ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఝా అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా అంశంపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ఆర్‌డిఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పటి వరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను కలెక్టర్ మండలాల వారిగా అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బిఎల్ఓలు పనితీరుపై నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్‌డిఓ గోపిరాం, అన్ని మండలాల తహశీల్దార్లు, చేర్యాల, ధర్మసాగర్ సిద్దిపేట తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులకు నష్టం...

ప్రజాపక్షం/శివ్వంపేట : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులకు తీరని నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. బుధవారం శివ్వంపేట మండలం చండి, శివ్వంపేటలో తడిసిన వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండడంతో ఎక్కడి వడ్లు అక్కడే ఉన్నాయని, వర్షం వచ్చి ధాన్యమంతా తడిసి నష్టం జరుగుతుందన్నారు. కష్టకాలంలో రైతులకు అండగా ఉండాల్సిన అధికారులు రైతులను పట్టించుకోవడం లేదన్నారు. లారీలు పంపించి త్వరగా ధాన్యాన్ని తరలించాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిని బైటి ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం




ప్రజాపక్షం/మెదక్ : మెదక జిల్లా కలెక్టరేట్‌లో మహిళా భద్రత, రక్షణ వారోత్సవాల్లో భాగ ంగా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 పై మహిళా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఇన్‌చార్జ్ డీడబ్ల్యూఓ స్వరూప జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లెంట్స్ కమిటీ ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. మహిళాలు వేధింపులు ఎదురైతే మౌనంగా ఉండకుండా చట్టపరమైన అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. షీ బాక్స్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. ఇన్‌చార్జి డీడబ్ల్యూఓ స్వరూప మాట్లాడుతూ మహిళల భద్రత, గౌరవం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ అం బదాస్ రాజేశ్వర్ తో పాటు వివిధ శాఖల మ హిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...

కేసముద్రం/ప్రజాపక్షం:అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి చెందిన ఘటన బుధవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ ఐ కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కల్వల గ్రామానికి చెందిన గంట ప్రభాకర్ రెడ్డి(70) బుధవారం తన ఇంటిలో అనుమానాస్పదంగా చనిపోయి ఉండగా అతని ఇం టికి పని నిమిత్తం వెళ్లిన శ్రీరామ్ రమేష్ అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి చనిపోయి ఉండటం చూసి మృతుడి తమ్ముడు గంట గోపాల్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారమివ్వగా అతను వచ్చి చూసేసరికి మృతుడు తన ఇంట్లోని బెడ్‌పైన అనుమానాస్పదంగా చనిపోయి పడి ఉన్నాడు. మృతుడి తమ్ముడు గోపాల్ రెడ్డి ఇచ్చిన పిటీషన్ మేరకు కేసు నమోదు చేసి సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతికిరణ్ అధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మెడికవర్ హాస్పిటల్ లో మరో అరుదైన గుండె శస్త్రచికిత్స విజయం




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : అత్యాధునిక గుండె చికిత్సల్లో తమ నైపుణ్యాన్ని మరోసారి చాటుతూ, వరంగల్ లోని మెడికవర్ హాస్పిటల్‌లో కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రవి కిరణ్ నాయకత్వంలోని వైద్య బృందం, తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి చేరిన 76 ఏళ్ల వృద్ధ హృదయ రోగికి అత్యంత క్లిష్టమైన హైరిస్క్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది.తీవ్ర గుండెపోటుతో పాటు గుండె పనితీరు పూర్తిగా దెబ్బతినడం వల్ల రోగి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ఆస్పత్రికి తరలివచ్చారు. ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకుపోవడం వల్ల ఏర్పడే ప్రాణాంతక పరిస్థితి అయిన అక్యూట్ పల్మనరీ ఎడిమా కారణంగా ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. ఆక్సిజన్ స్థాయిలను నిలబెట్టేందుకు నిరంతర నాన్‌ఇన్వేసివ్ వెంటిలేషన్ (ఎన్ఐవి) సపోర్ట్ అవసరమైంది.రోగికి నిర్వహించిన కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే మూడు ప్రధాన రక్తనాళాల్లో తీవ్ర బ్లాకేజీలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దీనిని ట్రిపుల్ వెసెల్ డిసీజ్గా నిర్ధారించారు. అదనంగా, గుండె పంపింగ్ సామర్థ్యం కూడా తీవ్రంగా తగ్గిపోవడంతో శస్త్రచికిత్స మరింత సవాలుగా మారింది.రోగి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసిన అనంతరం, కుటుంబ సభ్యులతో చర్చించి, ప్రాణాలను కాపాడేందుకు మరియు దీర్ఘకాలిక కోలికకు కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (సీఏబీజీ) శస్త్రచికిత్సే ఉత్తమ మార్గమని డాక్టర్ రవి కిరణ్ మరియు ఆయన బృందం నిర్ణయించారు.గుండె పనితీరు బలహీనంగా ఉండటంతో, శస్త్రచికిత్సకు ముందు ఇంట్రాఆర్టిక్ బెలూన్ పంప్ (ఐఏబీపీ)ను అమర్చి గుండెకు యాంత్రిక మద్దతు అందించారు. అనంతరం గుండెను ఆపకుండా నిర్వహించే ఆధునిక ఆఫ్‌పంప్ (బీటింగ్ హార్ట్) బైపాస్ టెక్నిక్ ద్వారా అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విధానం తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగుల్లో శస్త్రచికిత్స ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.జాగ్రత్తతో కూడుకున్న ప్రక్రియ. సాధారణ బైపాస్ శస్త్రచికిత్సల్లో ఇది అవసరం కాకపోయినా, కొన్ని ప్రాణాపాయ పరిస్థితుల్లో ఇది ప్రాణాలను కాపాడగలదు. ఆస్పత్రి వైద్యుల నిరంతర పర్యవేక్షణతో పాటు కుటుంబ సభ్యుల అండదండల మధ్య దాదాపు నెల రోజులపాటు చికిత్స కొనసాగించగా, రోగి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం సాధారణ జీవనశైలికి తిరిగి వచ్చారు.ఈ విజయవంతమైన చికిత్స ద్వారా వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక గుండె శస్త్రచికిత్స సేవలు, డాక్టర్ రవి కిరణ్ నేతృత్వంలోని వైద్య బృందం నైపుణ్యం మరోసారి స్పష్టమయ్యాయి. తీవ్రమైన గుండె వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఇది కొత్త ఆశను నింపుతోంది.

## పంట అవశేషాలను కాల్చొద్దు

ప్రజాపక్షం/జనగామటౌన్: జిల్లాలో రైతులు పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంట అవశేషాలు, ముఖ్యంగా వరిగడ్డి, ఇతర పంట అవశేషాలను దహనం చేయకుండా ప్రత్యామ్నాయ శాస్త్రీయ విధానాలను అనుసరించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి అంబికా సోని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణం, నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరిగి వాతావరణంలో కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్‌తో పాటు ఇతర హానికర వాయువులు విడుదల అవుతాయన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని భూమిలో కలపడం, భాగస్వాములై, పంట అవశేషాలను దహనం చేయకుండా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి సుస్థిర వ్యవసాయాభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాపక్షం/జనగామటౌన్: పారిశుధ్య కార్యక్రమాలలో రాజీపడేది లేదని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో పారిశుధ్య సమస్యలపై మున్సిపల్ కమిషర్ మహేశ్వర్ రెడ్డి ఉదయం పర్యటించారు. బాలాజీనగర్, జ్యోతినగర్, ఎల్లమ్మగుడి ప్రాంతం, హైదరాబాద్ మెయిన్ రోడ్, తదితర ప్రాంతాలలో మురికి కాలువలు, చెత్త నిల్వలను శస్త్రచికిత్స ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.జాగ్రత్తతో కూడుకున్న ప్రక్రియ. సాధారణపరిశీలించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం లో వరద సమస్యలు తలెత్తకుండా పూడిక తొలగించాలని, గ్యాంగ్ వర్క్ నిర్వహించి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలు చెత్తను రోడ్లపై ఖాళీ స్థలాలలో వేయవద్దని, నిర్మాణ సామాగ్రితో ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీ సుకుంటామని హెచ్చరించారు.

## తడిసిన ధాన్యంను తరలించాలి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: వర్షానికి తడిసిన ధాన్యంను వెంటనే తరలించాలని డిమాండ్ జేశారు. మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రాత్రి కుర్సిన వర్షానికి వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు మనస్తాపానికి గురయ్యారు. నెల రోజులుగా ధాన్యం కల్లాల నుండి తరలించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాం తరలింపుకు లారీల కొరత ఏర్పడటంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం నిల్వలు పేరుకు పోయాయి. కాగా రైతులు తమ సోంత వాహనాల ద్వారా మిల్లులకు ధాన్యం తరలిస్తే తాలు పేరుతో నిండముంచుతున్నారని రైతులు ఇందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇధికారులు చోరవ చూపి ధాన్యం తరలింపులో వేగం పెంచాలని రోరుతున్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు ఎంపికైన గిరిజన విద్యార్థి

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల పరిధిలోని బొత్తలపర్రె గ్రామానికి చెందిన ముడావత్ ఇందు అనే విద్యార్థిని బీఏఎస్ స్కీం ద్వారా ఎస్టీ మహిళా జనరల్ సీటుకు ఎంపికై స్టేషన్‌ఘనపూర్‌లోని సెయింట్ థామస్ హైస్కూల్ శివునిపల్లిలో ఐదవ తరగతిలో ప్రవేశం పొందింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని ప్రముఖ ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుంది. అన్ని ఖర్చులను ప్రభుత్వమే నేరుగా సదరు పాఠశాలలకు చెల్లిస్తుంది. ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా తన కూతురు ఎంపికైనందుకుగాను విద్యార్థిని తల్లిదండ్రులు ముడావత్ రాజ్‌కుమార్ పావని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నెహ్రూ సేవలు మరువలేనివి - సర్పంచ్

ప్రజాపక్షం/కొడకండ్ల: భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవలు దేశ ప్రజలు ఎన్నటికి మరిచిపోనివి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వారి క్యాంప్ ఆఫీస్‌లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్‌తో కలిసి నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్య్ర సమయంలో నెహ్రూ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నూతనంగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్నం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటరాజు, మహిళా అధ్యక్షురాలు జంగిలి రామ, యూత్ అధ్యక్షుడు దామోదర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్, నాయకులు వెంకన్న, రాజు, రంగయ్య, అరుణ్ కుమార్, వంశీకృష్ణ, దామోదర్, రామ, రవీందర్, మల్లేష్, మనోహర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దర్యాపూర్‌లో పెన్షన్ వెరిఫికేషన్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలంలోని ధర్యాపూర్ గ్రామ ంలో పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. గ్రామ సర్పంచ్ రాపల్లి రాజయ్య,ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్య ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు,వికలాంగుల కోసం సర్పంచ్ రాజయ్య గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపింది.వారు కార్యాలయానికి రాలేని పరిస్థితిని గుర్తించి, నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి బయోమెట్రిక్,ఫోటో వెరిఫికేషన్ పూర్తి చేస్తున్నారు. పాలకవర్గమే తమ వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేయడంపై వృద్ధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చె ందిన ఎండి అమీనాబీ ఇటివలే అనారోగ్య ం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని కాం గ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చ ంద్రమౌళి గౌడ్, రహీం,మహమ్మద్ హుస్సే న్, రజాక్ తో పాటు తదితరులు మృ తురాలి నివాసానికి వెళ్లి మృతిరాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. అ నంతరం శోకసముద్రంలో ఉన్న మృతురాలి కుమారుడైన రఫీతోపాటు వారి కుటుంబస భ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఓడేడ్ గ్రామంలో తాగునీటి కష్టాలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలం ఓడేడ్ గ్రామం శివారులో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల వల్ల గ్రామస్థులకు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పైప్‌లైన్ పగిలిపోయినప్పటి నుండి హైవే పనుల నిర్వాహకుల కోసం విచారించినా, అక్కడ ఎవరూ అందుబాటులో లేరని సర్పంచ్ పేర్కొన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్ప ందించి, యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పై ప్‌లైన్ మరమ్మతులు చేపట్టి గ్రామస్థుల నీటి ఇబ్బందులను తీర్చాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

## వరికొయ్యలు కాల్చడం వల్ల ఆయిల్ పామ్ రైతులకు నష్టం

### జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలో ఇటీవల రైతులు వరి కొయ్యలు కాల్చడం వలన నిప్పు అంటుకొని నష్టపోయిన పలు ఆయిల్ పామ్ తోటలను బుధవారం జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి వరికొయ్యలు కాల్చడం వలన నిప్పు అంటుకొని జిల్లాలోని పలు మండలాల్లో ఆయిల్ పామ్ తోటలు, డ్రిప్ పైపులు దగ్ధం అవుతున్నాయి. వీటిలో కొన్ని చెట్లలో కేవలం ఆకులు కాలిపోగా కొన్ని మొక్కలు పూర్తిగా కాలి ఎండిపోతున్నాయి. చెట్లలో మొవ్వ సజీవంగా ఉంటే తిరిగి కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి తెలిపారు. అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన ఆయిల్ పామ్ తోటల పునరుద్ధరణకు తగు సూచనలు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు సూచించారు. పూర్తిగా కాలి ఎండిపోయిన ఆకులను తొలగించాలని, చెట్టు గుండె భాగం దెబ్బతినలేదంటే చెట్టు తిరిగి కోలుకునే అవకాశం ఉంటుందని, వెంటనే నీరు పుష్కలంగా అందించాలి. పైసూచనలను పాటించి తగు జాగ్రత్తలు పాటించినట్లయితే చాలా వరకు మొక్కలు కోలుకొనే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ తీవ్రంగా దెబ్బతిన్న చెట్లను తొలగించి కొత్త మొ క్కలు నాటుకోవాలని జగిత్యాల జిల్లా ఉద్యాన ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు అనిల్, అన్వేష్ రైతు లు, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి లు కోరారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవతో పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న డిగ్రీ కళాశాల భవన మరమ్మతుల నిమిత్తం రూ.12 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా దినేష్,నాగలక్ష్మి లు మాట్లాడుతూ ధర్మపురి ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువ కావడంతో పాటు స్థానికంగా డిగ్రీ విద్య అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవతో డిగ్రీ కళాశాల ప్రారంభం కావడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని దినేష్,నాగలక్ష్మి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,కౌన్సిలర్లు సంగి ఆనంద్,వొజ్జల లక్ష్మ ణ్, జింజరికాని సువర్ణ, ముదుసుల ప్రశాంత్,కాంట్రాక్టర్ దొనకొండ నరేష్, సాగర్, శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

## పోష్ చట్టంపై మహిళా ఉద్యోగినులకు అవగాహన

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మహిళా వారోత్సవాల ఆరు రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమాన్ని మెట్‌పల్లి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు పోష్ చట్టం–2013పై అవగాహన కల్పించారు.మెట్‌పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ మనేమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కనకతార, మున్సిపాలిటీ మేనేజర్ వెంకటలక్ష్మి ,జగిత్యాల జిల్లా సఖి కేంద్రం నుంచి లావణ్య, హబ్ ప్రతినిధి హేమ, చైల్డ్ హెల్ప్‌లైన్–1098 నుంచి రజిత, ఐసీపీఎస్ నుంచి జాన్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోష్ చట్టం, సీబాక్స్ వ్యవస్థపై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. కార్యాలయాల్లో అంతర్గత కమిటీల ఏర్పాటు విధానం, కమిటీల బాధ్యతలు, సీబాక్స్‌లో ఫిర్యాదులు నమోదు చేసే విధానం, మహిళలకు సురక్షితమైన పని ప్రదేశం కల్పించడం యజమానుల బాధ్యత అనే అంశాలను వివరించారు. అలాగే ఐసీ, ఎల్‌సీ కమిటీల పని తీరు గురించి కూడా తెలియజేశారు. అనంతరం పోష్ చట్టం–2013పై ప్రతిజ్ఞ చేయించి, అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ మనేమ్మ, సూపర్వైజర్ ప్రతిభ, ప్రభుత్వ మహిళా ఉద్యోగినులు,అంగన్‌వాడీ టీచర్లు,ఆర్పీలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుతోనే ప్రజలకు ఊరట

### యూత్ కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, ఎలక్ట్రిక్ వాహనాలపై 50 శాతం సబ్సిడీ ప్రకటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మ ణ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు.కార్పొరేట్ సంస్థలకు మద్దతుగా వ్యవహరిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలను విస్మరిస్తోందని ఆరోపించారు. అందువల్ల వెంటనే ధరలను తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఎలక్ట్రిక్ వాహనాలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడానికి 50 శాతం సబ్సిడీ ఇ వ్వాలని కేంద్ర ప్ర భుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు ఇ ంచార్జి బుర్ర మహేందర్ గౌడ్, సదానంద చారి పాల్గొన్నారు.

## సింగిల్ విండో కార్యాలయానికి దారి కరువు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో ఎరువుల బస్తాలతో వచ్చే లారీలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బుధవారం ఎరువుల లోడుతో వచ్చిన ఒక లారీ కార్యాలయానికి వెళ్లేందుకు మార్గం లేక ప్రధాన రహదారిపైనే గంటల తరబడి నిలిచిపోయింది.కార్యాలయానికి వెళ్లే దారి చాలా ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు లోపలికి వెళ్లేందుకు వీలు పడటం లేదు. ఫలితంగా ప్రధాన రోడ్డు పైనే వాహనాలు మొరాయించి,నిలిచిపోవడంతో అటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా, సరుకు దిగుమతి చేసుకోవడానికి గంటల తరబడి సమయం వృథా అవుతోంది.వర్షాకాలం దగ్గర పడుతున్న వేళ రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు వీలుగా,అధికారులు స్పందించి సింగిల్ విండో కార్యాలయానికి వెళ్లేందుకు తగిన రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు, లారీ డ్రైవర్లు కోరుతున్నారు.

## రాష్ట్రీయ బాల పురస్కారం కోసం జులై 31 లోపు దరఖాస్తుల సమర్పణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జులై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,2026 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జులై 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గల వారు జులై 31 లోపు ఆన్ లైన్ http://awards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9966676181 నెంబర్ ని సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆప్రకటనలో పేర్కొన్నారు.

## ఎఐటియుసిపై సోషల్ మీడియాలో వస్తున్న అబద్ధపు ప్రచారాలపై ఖండన




ఎఐటియుసిలో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఆర్‌జి1 ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న వివిధ యూనియన్లకు చెందిన ఆకుల లక్ష్మ ణ్, కొప్పుల రాజు, బాలాజీ, రాజశేఖర్ తదితరులు ఏఐటియుసి లో చేరారు. మంగళవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్లా గౌడ్ మాట్లాడుతూ, సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎఐటియుసి పై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఏఐటియుసిని సింగరేణిలో మరింత బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం ముందుకు రావాలని కోరారు.ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్‌జి1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను,రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బిట్టి వెంకటేశ్వర్లు,సివిల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అటికేటి రాజు,నాయకులు ఆకునూరి శంకరయ్య, బి.ఆర్.కె. రెడ్డి,గాండ్ల రాజయ్య, తిరుపతి, రంజిత్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డాక్టర్ రాజమౌళి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి అన్నారు.బుధవారం రోజున ఐటిఐ కళాశాల లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం పురస్కరించుకొని పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆదేశములతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రాజమౌళి మాట్లాడుతూ, పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల క్యాన్సర్, గుండె సంబంధించిన మరియు ఊపిరితుల వ్యాధులు వస్తాయనీ, పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడానికి,ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తారని ,ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం, నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని నిర్మూలించడం జరుగుతుందని తెలిపారు.కోప్ట చట్టం, 2003 కింద అమలు చర్యలో భాగముగా, బహిరంగ ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విద్యా సంస్థలు మొదలగు ప్రదేశాల్లో పొగ తాగితే 200/ నుండి 10000/ వరకు జరిమానా వేయచ్చని, యువత పొగకు వినియోగానికి, పీల్చడానికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రి న్సిపాల్ రవీంద్రారెడ్డి సిబ్బంది మధుసూదన్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు